క్లుప్తంగా

ఉగ్ర నర్సింహస్వామి కల్యాణం

సూర్యాపేట : మండల పరిధిలోని బాలెంలలో శ్రీ ఉగ్రనర్సింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం, మంగళ స్నానాలు, అలంకార సేవ తదితర కార్యక్రమాలు జరిపారు. అనంతరం కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బొమ్మగాని సైదులుగౌడ్, సరిత ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ పూజారి ఇరువంటి విజయ క్రిష్ణ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ నాయకుడికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్‌) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు నల్లగుంట్ల ఉప్పలయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా అతడి చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, ఈదునూరి సంతోష్, రత్నం లక్ష్మాజి, వాసుదేవరెడ్డి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

మృతుడికి నివాళి

నాగారం : ఫణిగిరి గ్రామానికి చెందిన వీఆర్‌ఏ పంది అశోక్ తమ్ముడు పంది యాదగిరి(32) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు జంపాల రాజు, ముదిగొండ లాజర్, రాములు, మామిడి మల్లయ్య, నగేష్, పద్మయ్య, నర్సింహ, అవిలయ్య తదితరులు ఉన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీవిజ్ఞాన్ ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జి. హరికుమార్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. నాలుగో విడత ప్రవేశాలకు ప్రభుత్వ ఐటీఐ జిల్లా కన్వీనర్ ఎస్. గోపాల్‌నాయక్ ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. పదోతరగతి పూర్తి చేసిన వారు ఈ విద్యా సంవత్సరానికి గాను ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ కోర్సులలో ప్రవేశాలకు సెప్టెంబర్ 20 వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని సంబంధిత పత్రాలను కళాశాలలో సమర్పించాలని కోరారు.

మొక్కల సంరక్షణ చర్యలు



మొక్కలు నాటుతున్న కూలీలు

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామంలోని సంపద వనంలో మంగళవారం మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో ఉపాధి హామీ కూలీలు కొత్త మొక్కలు నాటారు. అలాగే మొక్కలకు నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు శివ, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

ప్రభాకర్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి : తిమ్మాపురంలో బుధవారం జరిగే దళిత బహుజన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు మందారి ప్రభాకర్ 5వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (రెవెల్యూషన్ ఆఫ్ మారోజు) ఆర్గనైజింగ్ కార్యదర్శి చామకూరి నర్సయ్య కోరారు. మంగళవారం అర్వపల్లిలో సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సభకు ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ

నడిగూడెం : ఈనెల 27న జరగనున్న నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పట్టభద్రులకు బీఎల్‌ఓల ద్వారా ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ హేమమాలిని తెలిపారు. మండలంలో 1313 మంది ఓటింగ్‌లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.



ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓ

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?



కంకర తేలి అధ్వానంగా ఉన్న పస్తాల రోడ్డు



గుంతలమయంగా మారిన లక్ష్మాపురం రోడ్డు

- పూర్తిగా దెబ్బతిన్న లక్ష్మాపురం, పస్తాల బీటీ రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

నాగారం : మండల పరిధిలోని పస్తాల, లక్ష్మాపురం గ్రామాల బీటీ రోడ్లు పూర్తిగా దెబ్బతిని అస్తవ్యస్తంగా మారాయి. ఓవైపు కంకరతేలి.. మరోవైపు గుంతలమయంగా మారిన ఈ రోడ్లపై ప్రయాణించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు తారురోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. మండలంలోని పస్తాల స్టేజీ నుంచి గుండెపురి వరకు, లక్ష్మాపురం, కాశీతండా, వెలుగుపల్లి వరకు బీటీ రోడ్లు పూర్తిగా దెబ్బతిని కంకర తేలడంతో రాకపోకలు సాగించడానికి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారులపై రాత్రివేళల్లో వాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. దెబ్బతిన్న రోడ్లకు గత రెండు, మూడేళ్లుగా మరమ్మతులు చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. లక్ష్మాపురం నుంచి కాశీతండా, వెలుగుపల్లి, పస్తాల నుంచి గుండెపురి ప్రధాన రహదారి గుండా ప్రజలు నిత్యం వివిధ అవసరాలకు సూర్యాపేట, తిరుమలగిరి, తుంగతుర్తి, నాగారం తదితర గ్రామాలకు వెళ్తుంటారు. లక్ష్మాపురం-కాశీతండాల మధ్య బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం ద్విచక్రవాహనాలు, ఆటోలలోనే ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. రోడ్డు పూర్తిగా కంకర తేలి, అడుగడుగునా గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పూర్తిగా దెబ్బతిన్న పస్తాల, లక్ష్మాపురం రోడ్లకు నూతనంగా బీటీ పనులు ప్రారంభించాలని మూడు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అయినా నేటికీ పనులు ప్రారంభం కాలేదు.

బీటీ రోడ్డు నిర్మించాలి



కాశీతండా నుంచి లక్ష్మాపురం, పస్తాల, గుండెపురి వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని కంకరతేలి గతుకుల మయంగా మారింది. ఈ రహదారి గుండా ప్రజలు నిత్యం సూర్యాపేట, తిరుమలగిరి, నాగారం, తుంగుతుర్తికి వెళ్తుంటారు. కంకరతేలిన రహదారిపై రాకపోకలు సాగించలేక వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కాశీతండా నుంచి గుండెపురి వరకు నూతనంగా తారు రోడ్డును నిర్మించాలి.

- మల్లేపాక యాకయ్య, లక్ష్మాపురం, వాహనదారుడు

నాలా ఆక్రమణతో ఇబ్బందులు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో 33 ఫీట్ల నాలా గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణకు గురికావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా నాయకుడు సలిగంటి వీరేందర్, రైతులు తండు లింగయ్య, డేగల రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 16వ వార్డుకు చెందిన స్థానిక రైతులు, ప్రజలు మంగళవారం ఆక్రమణకు గురైన నాలా వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాలాను ఆక్రమించడంతో వరద నీరు పోయేదారి లేక ఇళ్లు, పొలాలు నీట మునుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు నాలాను ఆక్రమించి గోడ కట్టారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేశామని, అధికారులు హద్దులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నాలా నుంచి నీరు వెళ్లకపోవడంతో అధికారులు జేసీబీ సహాయంతో మరమ్మతు పనులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సంజీవరెడ్డి, జలంధర్‌రెడ్డి, బూర రవి, హుస్సేన్, కృష్ణారెడ్డి, వై.మురళి, సుంకరి లింగయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణకు గురైన నాలాను చూపుతున్న స్థానికులు

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి ఆహ్వానం

అర్వపల్లి : తిమ్మాపురం సూర్యక్షేత్రం ఆవరణలోని హనుమాన్ ఆలయంలో వచ్చే నెల 1న జరుగనున్న హనుమాన్ జయంతి మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు కూడా ఆహ్వానపత్రిక అందజేసి వేడుకలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, గణపురం నరేష్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా శేఖర్, గుండా హరినాథ్, గుండా ప్రభాకర్, గుండా యాదగిరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జగదీష్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించడం హర్షణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని, జూన్ 2న జరిగే ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీ హాజరవుతారని తెలిపారు. తెలంగాణ ప్రజల తరఫున గత పది సంవత్సరాలుగా పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, అయిలుమల్లు, సుధాకర్‌రెడ్డి, జమ్మిలాల్, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, నవీన్, కృష్ణ, యాదగిరి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నిరకాల వడ్లకు బోనస్ ప్రకటించాలి



నాగారంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన అన్నిరకాల వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, రైతు సమన్వయ సమితి మాజీ మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సూర్యాపేట-జనగామ జాతీయ రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో పెసర సోమిరెడ్డి, ఎల్క సైదులు, కన్నెబోయిన మల్లేష్, దేవరకొండ మురళి, చిప్పలపల్లి మల్లేష్, బొమ్మగాని నాగయ్య, అరుణ్ పాల్గొన్నారు.

వానాకాలం సాగుపై అధికారుల సమీక్ష

నాగారం : వర్షాకాలంలో రైతులకు విత్తన కొరత లేకుండా, నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని ఏడీఏ జగ్గునాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వర్ధమానుకోట రైతు వేదికలో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం వానాకాలం సాగుకు సన్నద్ధతపై వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీ చేపట్టాలన్నారు. రైతులకు ఎరువుల, విత్తనాల కొనుగోలుపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో నాగారం, తుంగతుర్తి మండలాల వ్యవసాయశాఖ అధికారులు పెండోట గణేష్, బాలక్రిష్ణ, ఎంఏఓలు శశిధర్‌రెడ్డి, వికాస్, ఏఈఓలు రమ్యతేజ, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

గ్రామాల్లో కొనసాగుతున్న 'బడి బాట'



బడి బాట ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, భోజనం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మారయ్య, కార్యదర్శి రాధిక, అశోక్, రమేష్, రాములు, సత్యనారాయణ, సీఆర్‌పీ సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఉగ్రలక్ష్మీనరసింహస్వామి మహోత్సవాలు

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం మొదటిరోజు గణపతిపూజ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మూలమూర్తులకు సప్తకలశ స్థాపన, మత్స్యగ్రహణము, అగ్నిప్రతిష్ఠాపన వంటి పూజా కైంకర్యాలను ప్రధాన అర్చకుడు ఇనుపకుతికెల నరసింహమూర్తిశర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం, గ్రామపెద్దల సమక్షంలో కనుల పండువగా నిర్వహించారు. బుధవారం నరసింహ జయంతి సందర్భంగా ఉదయం పలు పూజా కార్యక్రమాలతో పాటు స్వామి వారి కల్యాణం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కోదాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్‌రావు, కోర్ కమిటీ గౌరవ అధ్యక్షుడు వీరేపల్లి బ్రహ్మయ్యచౌదరి, బెల్లంకొండ ఉపేందర్, వీరేపల్లి నాగేంద్రప్రసాద్, భాషబోయిన చిన్నగోపయ్య, యానాల వెంకటయ్య, బూర లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



తిరుమలగిరిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



అర్వపల్లిలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టారని అన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వై.నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు వీరేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, మూల అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, యాదగిరి, దానయ్య, కిష్టు నాయక్, రాము గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు. మంగళవారం రాజీవ్ వర్ధంతి సందర్భంగా దూపహాడ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డి కేశవులు, దొంగరి సైదులు, పానుగోటి నరేందర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, మేకల రాంబాబు, బైరబోయిన మహరాజు, అలువాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, రాచకొండ అయోధ్య, జటంగి గణేష్, గునగంటి వెంకన్న, బంటు క్రాంతి, బద్రి, మరాటి రామస్వామి, నెల్లుట్ల మహేష్, మైలారపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

మద్దిరాల : భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, పాక అమృతమల్లు, మద్దెల భిక్షపతి, వల్లపు అవిలయ్య, పులిగిల లింగయ్య, శ్యాంరెడ్డి, కూజా ఎల్లేష్, తునికి బద్రీ తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : దూపహాడ్‌లో పండ్లు పంపిణీ..



నూతనకల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

జనార్దన్ స్ఫూర్తితో పోరాడుదాం

ఆత్మకూర్(ఎస్) : గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు, పీడిత ప్రజల ఉద్యమ నేత జలగం జనార్దన్ (జన్ను భాయ్) స్ఫూర్తితో వివక్ష లేని సమాజం కోసం పోరాడుదామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లె వెంకన్న పిలుపునిచ్చారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, పీడిత ప్రజల ఉద్యమ నాయకుడు జనార్దన్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల పరిధిలోని కందగట్ల, ఏపూరు, ఆత్మకూర్, రామన్నగూడెం, బొప్పారం, ముక్కుడుదేవులపల్లి, ఇస్తాళాపురం గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి సైదులు, ఉమేష్, డేగల వెంకటక్రిష్ణ, మాసిరెడ్డి, మైబెల్లి, జిలేరు, ఎర్రయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



ఆత్మకూరులో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న సెక్టోరియల్ అధికారి

ఆత్మకూర్(ఎస్) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అసౌకర్యం కలుగకుండా చూడాలని సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు అధికారి ప్రసాద్ ఉన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

నూతనకల్ : నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా నూతనకల్ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సెక్టార్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటు హక్కు వినియోగించుకునే పట్టభద్రులకు కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రసాద్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

నడిగూడెం : నడిగూడెం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న హరిహర క్షేత్రం బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. చివరి రోజు గణపతి పూజ, చండీ హోమం, మూలమంత్ర హోమం, శివ పార్వతుల కల్యాణం, శ్రీసీతారాముల కల్యాణం, అభిషేకాలు, తీర్థ ప్రసాదాల వితరణ, తదితర కార్యక్రమాలను వేద పండితుల ద్వారా ఘనంగా నిర్వహించారు. అనంతరం రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకలకు గ్రామస్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



రత్నవరంలో హోమం చేస్తున్న భక్తులు

కాంగ్రెస్‌కే మద్దతు

అర్వపల్లి : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే విశ్రాంత ఉద్యోగుల మద్దతు ఉంటుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెడిద సోమయ్య, జిల్లా కోశాధికారి మన్నె యాదగిరి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులకు ఎన్నడు కూడా వేతనాలు 1వ తేదీన పడిన దాఖలాలు లేవని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు, పింఛన్‌దారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగులు తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రత్నం లక్ష్మాజి, కొమిరెల్లి సత్తయ్య, రాములు, గోపాల్, పట్టభద్రులు ఎం.ప్రవీన్, విక్రం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

తుంగతుర్తి : ఈ నెల 27న జరిగే నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ కె.ఎస్ రత్నం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యుసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శత నామావళి, ఆలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అర్చకులు ముదుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.